# డ్రాఫ్ట్ ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషస్ మరియు వెల్ఫేర్) బిల్లు, 2025

అక్టోబర్ 09, 2025

పార్లమెంట్‌లో ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ మరియు వెల్ఫేర్) బిల్లు, 2025 ను ప్రవేశపెట్టాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది, ఇప్పటికే ఉన్న ఇమిగ్రేషన్ చట్టం, 1983 ను ఈ బిల్లు భర్తీ చేస్తుంది.

2. ప్రతిపాదిత ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ మరియు వెల్ఫేర్) బిల్లు, 2025 భారతీయ పౌరుల విదేశీ ఉపాధిని నియంత్రించే సురక్షితమైన మరియు క్రమబద్ధమైన వలస కోసం ఒక వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా సమగ్ర ఇమిగ్రేషన్ మేనేజ్‌మెంట్, రెగ్యులేటరీ వ్యవస్థల ఏర్పాటు కోసం ప్రణాళిక వేస్తుంది. ఇది వలస వెళ్లే వాళ్ళ రక్షణ మరియు సంక్షేమం కోసం పాలసీ చర్యలను ప్రోత్సహించడానికి విధానాలు మరియు పథకాలను సృష్టించే ఒక ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఏర్పాటు చేస్తుంది.

3. ప్రతిపాదిత ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ మరియు వెల్ఫేర్) బిల్లు, 2025 యొక్క ముఖ్యమైన ఫీచర్లు ఇలా ఉన్నాయి:

(i) పాలసీ నిర్వహణకు సంబంధించి మంత్రిత్వ శాఖల మధ్య మరింత సమన్వయాన్ని అందించే లక్ష్యంతో ఒక ఓవర్సీస్ మొబిలిటీ మరియు వెల్ఫేర్ కౌన్సిల్ ఏర్పాటును ఇది ప్రతిపాదిస్తుంది.

(ii) విదేశాలలో అవకాశాలను ప్రోత్సహించడం మరియు బలహీన వర్గాల రక్షణ మరియు సంక్షేమం కోసం ఒక రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం మధ్య సమతుల్యతను సాధించడానికి బిల్లు ప్రయత్నిస్తుంది.

(iii) మైగ్రేషన్ మరియు మొబిలిటీ పై అంతర్జాతీయ ఒప్పందాల నిర్వహణ మరియు అమలును పర్యవేక్షించడానికి బిల్లు ఒక యంత్రాంగాన్ని సృష్టిస్తుంది.

(iv) ఇది కార్మిక అధ్యయనాలు మరియు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమన్వయం ద్వారా చేపట్టబడిన చర్యల ఆధారంగా బలమైన డేటా ఆధారిత పాలసీ నిర్వహణను సృష్టిస్తుంది.

4. డ్రాఫ్ట్ ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ మరియు వెల్ఫేర్) బిల్లు, 2025 ప్రజా సంప్రదింపుల కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్
https://www.mea.gov.in/overseasmobilitybill2025.htm పై అందుబాటులో ఉంది.

5. డ్రాఫ్ట్ బిల్లుపై వ్యాఖ్యలు/సలహాలు 07 నవంబర్ 2025 నాటికి క్రింద ఇవ్వబడిన ఏవైనా ఇమెయిల్‌లకు పంపవచ్చు.

[mailto: us1.epw@mea.gov.in]

[mailto: consultant4.epw@mea.gov.in]

[mailto: so2oia1@mea.gov.in]

**న్యూ ఢిల్లీ**
**అక్టోబర్ 09, 2025**